**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

19th January, 2024

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి రాజకీయ కుట్ర, అహంకార-నేర పూరిత 'లూస్ కానస్ (Loose Canon Language) భాష', రాజకీయ అవకాశవాదంతో టీడీపీ, బీజేపీతో అక్రమ సంబంధం మరియు తెలంగాణ ప్రయోజనాలకు చేస్తున్న ద్రోహంపై బహిరంగ లేఖ.

**శ్రీ రేవంత్ రెడ్డి గారూ,**

తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు అనుసరిస్తున్న తీరు, వాడుతున్న భాష చూస్తుంటే ప్రజాస్వామ్యం సిగ్గుతో తలదించుకుంటోంది. అధికారం తలకెక్కిన ఒక నాయకుడు తన అహంకారంతో ఒక వ్యవస్థను ఎలా భ్రష్టు పట్టిస్తాడో చెప్పడానికి మీరే నిదర్శనం.



**సమాజంలో చిచ్చు పెట్టే 'క్రిమినల్ కుట్ర: 'పాతిపెట్టండి,', 'బొంద పెట్టండి', 'దిమ్మలు కూల్చండి' అనడానికి మీరు ముఖ్యమంత్రా లేక ఏదైనా ఫ్యాక్షన్ ముఠా నాయకుడా?** మీ మాటలు కేవలం రాజకీయ ప్రసంగాలు కావు. ఇవి రాజకీయ వర్గాల మధ్య హింసను ప్రేరేపించి, **రాష్ట్రంలో అశాంతిని సృష్టించడానికి** మీరు పక్కాగా వేసిన ఒక **'క్రిమినల్ కుట్ర' (Criminal Conspiracy)**.

**ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక సీఎం, వీధి రౌడీలా విద్వేషాలను రెచ్చగొట్టడం క్షమించరాని నేరం**. మీరు వాడుతున్న ఈ **'లూస్ కానస్' క్రిమినల్ భాష** రాజ్యాంగ ఉల్లంఘన మాత్రమే కాదు, **అంబేద్కర్ మరియు గాంధేయవాద** ప్రజాస్వామిక సూత్రాలను అగౌరవపర్చినట్లే!

మీరు ముఖ్యమంత్రి హోదాలో కూర్చున్నంత మాత్రాన, చట్టానికి అతీతులు కారు. రాజ్యాంగేతర శక్తిగా, సమాజంలో శాంతి భద్రత సమస్యలు రెచ్చగొట్టేవిధంగా ముఖ్యమంత్రి హోదాలో ఉండి రౌడీ భాష మాట్లాడటం ముమ్మాటికి నేరపూరితమే. **మీ ఆధిపత్యంలో పని చేస్తున్న పోలీసులు మీపై సుమోటో కేసులు పెట్టక పోవచ్చు, కానీ ప్రజా కోర్టులో మీ అరాచక మాటలకు, హింసాత్మక ధోరణికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.**

***ఇక పోతే, మీ అడ్డు అదుపులేని అసంబద్ధమైన వదరుబోతూ వాగుడు వల్ల మీరు ప్రతిపక్షాలను కాదు, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీనే రాజకీయంగా తెలంగాణలో సమాధి చేసే కుట్ర చేస్తున్నారు.***

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

**టీడీపీ బీజేపీలతో అపవిత్ర పొత్తు - ఇది రాజకీయ వ్యభిచారం కాదా?** రేవంత్ రెడ్డి గారూ, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉండి తెలంగాణ గడ్డపై మీరు సాగిస్తున్న రాజకీయ క్రీడను చూస్తుంటే, అధికారం కాంగ్రెస్‌ది.. కానీ ఆత్మ మాత్రం టీడీపీది అని స్పష్టమవుతోంది.

నిన్న మీరు చేసిన వ్యాఖ్యలు "**తెలంగాణలో టీడీపీ నాయకత్వాన్ని దెబ్బతీసిన బీఆర్ఎస్ ను వంద మీటర్ల లోతులో బొంద పెట్టాలి, ఊర్లలో బీఆర్ఎస్ దిమ్మెలు కూలాలి**" అన్న మాటల వెనుక ఉన్న అసలు అంతరార్థాన్ని తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉంది. **ఇది కేవలం బీఆర్ఎస్ పై కోపం కాదు, మీ పాత యజమాని చంద్రబాబు నాయుడు గారి పట్ల మీకున్న అచంచలమైన స్వామిభక్తికి నిదర్శనం** కాంగ్రెస్ లో ఉన్న మిగతా వారి కన్నా తనకు రాజకీయ అనుభవం తక్కువ అని, అయినా కూడా **కాంగ్రెస్ అధిష్టానం సీనియర్లను కాదని తనుకు అవకాశం ఇచ్చిందని ఎన్నోసార్లు తనకు తాను గొప్పలు చెప్పుకున్న మీరు ఆ పార్టీకి ద్రోహం చేసే పనిలో పడ్డారు. కాంగ్రెస్ జెండా కప్పుకుని, లోపల టీడీపీ అజెండాను అమలుచేయడం కాంగ్రెస్ పార్టీకి మీరు చేస్తున్న తీరని ద్రోహం.**

**ప్రాజెక్టులపై రాజీ - ఎవరి ప్రయోజనాల కోసం?:** పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని 45 టీఎంసీలకు కుదించడం, గోదావరి-నల్లమల సాగర్ ప్రాజెక్టులపై అర్థం లేని పిటిషన్లు వేయడం చూస్తుంటే.. మీరు తెలంగాణ ప్రయోజనాల కంటే పొరుగు రాష్ట్ర ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని అనిపించడం లేదా? సందర్భం దొరికినప్పుడల్లా టీడీపీపై మీకున్న అభిమానాన్ని చాటుకోవడం వెనుక ఉన్న మర్మమేమిటి?

**కాంగ్రెస్ సీనియర్ల అణిచివేత** -: కాంగ్రెస్ పార్టీలో బలమైన నాయకులైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ఈడీ దాడులు, కొండా సురేఖ గారి వివాదం, సీనియర్లను మీరు మందలించారనే లీకులు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని తప్పుడు ప్రచారాలతో బలహీన పర్చడం, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై విద్వేషపూరిత కథనాలు.. ఇప్పుడు భట్టి విక్రమార్క గారిపై జరుగుతున్న ప్రచారం.. ఇవన్నీ యాదృచ్ఛికంగా జరుగుతున్నవి కావు. ఒక క్రమపద్ధతిలో సీనియర్లను బలహీనపరిచి, కాంగ్రెస్ ను మీ హస్తగతంచేసుకోవాలనే మీ రాజకీయ వ్యూహం, కుట్ర ఇందులో కనిపిస్తోంది.

**మీ ప్లాన్-బి 'రైజ్ టీడీపీ':** కాంగ్రెస్ పట్ల మీకు ఎప్పుడూ అభిమానం లేదు. **నాడు రాజకీయ పునరావాసం కోసం కాంగ్రెస్ లోకి వచ్చిన మీరు, నేడు అధికారం మరియు సంపాదించిన ధనబలంతో సొంత సామ్రాజ్యాన్ని నిర్మించుకోవాలని కలలు కంటుండ్రు.** ఒకవేళ కాంగ్రెస్ అధిష్టానం **మీ ఏకపక్ష నిర్ణయాల వల్ల మిమ్మల్ని పక్కన** పెడితే, దానికి **ప్రత్యామ్నాయంగా 'ప్లాన్-బి'ని సిద్ధం** చేసుకున్నారని మీ మాటలే చెబుతున్నాయి. ఈ మోసపూరిత ద్వంద్వ వైఖరిని తెలంగాణ సమాజం, ముఖ్యంగా కాంగ్రెస్ లోని నిజమైన కార్యకర్తలు, సీనియర్ నాయకులు తప్పనిసరిగా మీపై తిరగపడుతారు. ఢిల్లీ అధిష్టానం కూడా ఎంతో కాలం భరించరు.

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

**జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ గారు బీజేపీకి వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే**, , మీరు మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో అదే **బీజేపీతో అంటకాగుతున్న తెలుగుదేశం పార్టీ** ఉనికి కాపాడాలనే మీ ప్రయత్నం, మరియు దేశవ్యాప్తంగా

కాంగ్రెస్ **కార్యకర్తలను వంచనకు గురిచేస్తూ ఏకంగా శ్రీ నరేంద్ర మోడీని బడేభాయ్ భాయ్ అంటూ BJP తో లోపాయకారిగా అంటకాగటం** తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి మీ పాత పార్టీకి మేలు చేయాలనుకోవడం రాష్ట్ర ప్రజలకు మీరు చేస్తున్న నయవంచన, ద్రోహం, మరియు **"రాజకీయ వ్యభిచారం" (Political Prostitution) కాదా?**

తెలంగాణ ద్రోహులైనా టీడీపీ ద్వారా తెలంగాణ సాధన కోసం పుట్టిన తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన BRS పార్టీ దిమ్మలను కూల్చండి అని పిలుపు నివ్వడం స్వతహాగా మీలో ఉన్న తెలంగాణ ద్రోహ వైఖరిని ప్రదర్శిస్తున్నారు. **కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ మరొక పార్టీ ప్రయోజనాల కోసం మీరు పడుతున్న తాపత్రయం, చివరికి కాంగ్రెస్ పార్టీకే సమాధి కట్టడం ఖాయం.**

**మీది అవకాశవాద ద్రోహ చరిత్ర - ఓటుకు నోటు నుండి నేటి వరకు:** టీడీపీ బాగుపడాలనే మీ వాచాలతను వింటే**, హంతకుడే సంతాప సభ పెట్టినట్లుంది**. తెలంగాణ ఏర్పడ్డ తరువాత కూడా, తెలంగాణలో బలంగా ఉన్న టీడీపీని సర్వనాశనం చేసేవిధంగా **దుందుడుకు కక్కుర్తి రాజకీయాలతో** "ఓటుకు నోటు" అనే స్కామ్‌తో **చంద్రబాబు నాయుడు గారిని హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా పది ఏళ్లుగా ఉన్నప్పటికిని, తెలంగాణ నుండి పారిపోయేలా బలీయమైన పరిస్థితులు సృష్టించిన నిక్రృష్టఘునత మీది కాదా**?

ఇకపోతే **చంద్రబాబు నాయుడు గారు మీకు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చి** ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎదగనిస్తే, మీరు మాత్రం **ఊసరవెల్లిలా స్వార్థ రాజకీయ అవకాశవాదం కోసం సొంత పార్టీని, కార్యకర్తలను, సిద్ధాంతాలను తాకట్టు పెట్టి కాంగ్రెస్‌లోకి దూకారు**. మళ్లీ ఇప్పుడు మీరే **ఊసరవెల్లిలెక్క** రంగు మార్చి, **టీడీపీ గూర్చి, ఎన్టీఆర్ గూర్చి మాట్లాడుతుంటే** నవ్వాల్నా లేక ఏడ్వాల్నా తెలియడం లేదు.

**తెలంగాణ ఉద్యమ సమయంలో రైఫిల్ పట్టుకుని ఉద్యమకారులను క్రూరంగా చంపాలని చూసిన మిమ్మల్నే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమించడం రాహుల్ గాంధీ చేసిన ఘోర అన్యాయం, అతి పెద్ద తప్పిదం.** అయితే **'అన్నం పెట్టిన చేతికి సున్నంపెట్టినట్లు', రాహుల్ గాంధీ ఆలోచనలకు, కాంగ్రెస్ మూల సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఇటు టీడీపీతో అటు బీజేపీతో కోవర్ట్ సంబంధాలు నెరుపుతూ, కాంగ్రెస్ అధిష్టానికే పంగనామాలు** పెడుతూ చిల్లర రాజకీయాలు చేయడం మీకే చెల్లింది. **పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లు**, మీ అతితెలివి స్వార్థ రాజకీయాలు ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టానంకు, తెలంగాణ ప్రజలకు తెలియదు అనుకోవడం మీ మూర్ఖత్వం.

**Dr. Sravan Kumar Dasoju**
**MLC**
**Telangana Legislative Council**

H. No: 46, Aditya Empress Park
Shaikpet, Hyderabad - 500008
Mobile No: +91 9885039384

**మీ ఆర్థిక అజ్ఞానం మరియు అహంకారం:** ఒకవైపు **రాహుల్ గాంధీ గారు మోదీ గారి '10 ట్రిలియస్ డాలర్ ఎకానమీ' వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తుంటే,** మీరు మాత్రం మోదీని అనుకరిస్తూ అవే డొల్ల నినాదాలను వల్లిస్తున్నారు. **మీరు అధికారంలోకి వచ్చినంక రాష్ట్రం ఆర్థీకంగా అన్ని రంగాలలో అధోగతి పాలైంది. సంపద సృష్టించే తెలివి లేదు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే నోయి లేదు.** అయితే **కూట్లో రాయి తీయలేనమ్మ, ఏట్లో రాయి తీస్తా అని బయలుదేరినట్లు,** ఆఖరికి రిటైర్డ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వలేని మీరు, తెలంగాణ రైసింగ్, ఫ్యూచర్ సిటీ, 5 ట్రిలియన్ ఎకానమీ అంటూ ప్రజలకు లేనిపోని రంగులకల చూపిస్తూ మోసం చేస్తున్నారు.

బీఆర్ఎస్ అనేది తెలంగాణ ప్రజల భావోద్వేగాల మీద రాష్ట్రసాధనకోసం నిర్మించబడిన పార్టీ. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన **భారత జాతిపిత మహాత్మా గాంధీని** ఈ దేశప్రజలు తరతరాలుగా తమ గుండెల్లోపెట్టుకుని ఆరాధించినట్లు, .తెలంగాణ విముక్తి కోసం, తన జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మహనీయుడు **కేసీఆర్ గారు తెలంగాణ ప్రజల గుండెల్లో తెలంగాణ జాతిపిత గా** ఎప్పటికీ నిలిచి ఉంటారు.



మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో GHMC గత ఎన్నికలలో రెండు కార్పొరేటర్ సీట్లను కూడా గెలిపించుకోలేని మీరు, స్వంత జిల్లాలో మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానాన్ని గెలుపించుకోలేని తమరు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా, తిరుగులేని శక్తిగా ఎదిగిన బీఆర్ఎస్ మరియు **కేసీఆర్ గారిని తూలనాడటం, సూర్యుడిపై ఉమ్మి వేసినట్లే, ఏనుగును చూసి కుక్క మొరిగినట్లు' ఉంది. ఏ పార్టీ దిమ్మ దగ్గర మీ రాజకీయ భవిషత్తు ప్రారంభమైందో, అదే పార్టీ గద్దెలను కూల్చండి అని పిలుపునివ్వడం కేవల అప్రజాస్వామికమే కాదు, తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లే.**

మీ ఈ **బూతు పురాణం, డొల్ల మాటలు,** పసలేని పనితీరు, **అవినీతి, అణచివేత, అబద్ధపు పాలన, ద్వంద విధాన రాజకీయాలతో** మీరు త్వరలోనే **రాజకీయ చెత్తబుట్టలోకి** నెట్టివేయబడతారు. **అధికారం శాశ్వతం కాదు, మీ అహంకారం మీ వినాశనానికి దారితీస్తుంది.**

**మీకు సద్బుద్ధి కలుగాలని ఆకాంక్షిస్తూ, మీ**

**డా. దాసోజు శ్రవణ్ కుమార్**